విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 15, నవంబర్ 2022

సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- బికేఎస్‌లో అక్రమ భూ దందా ఆపండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: 18 రోజులుగా సమ్మె చేస్తున్న సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సిఐటియు రాష్ట్ర నాయకుడు ఓబులు,ఇతర కార్మిక సంఘాల నాయకులతో కలసి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా జాఫర్ మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరా కార్మికులు ప్రతిరోజు సుమారు 750 గ్రామాలకు నీటి సరఫరా చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల దాహార్తిని తీర్చే 572 మంది కార్మికులు18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం వారిపై కనికరం చూపడం లేదని అసహనం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాటర్ వర్క్స్ కార్మికుల వేతన బకాయిలు, ఇతర అలవెన్సులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 20 ఏళ్ళ పైబడి కష్టించి పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

బికెఎస్ లో భూ దందా ఆపండి.... శింగణమల నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలంలో భూ దందాకు అడ్డుకట్ట వేయాలని, అక్రమ రిజిస్ట్రేషన్లు ఆపాలని, నిరుపేదలకు ఇళ్ళ నేవేశ స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలోసీపీఐ,బికెఎస్ నాయకులు, బాధితులతో కలసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయితీ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని సంపన్నులు అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ స్థలాలు కట్టబెడుతున్నారని రెవెన్యూ శాఖ అధికారులపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు కూడబలుకుకొని ప్రభుత్వ స్థలాలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నెంబరు 641/286 లో ఉన్న 7 ఎకరాల 45 సెంట్లలో 5 ఎకరాల 25 సెంట్ల భూమిని 1984 లో అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు పట్టాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ. భూమి పేదలకు చెందేలా చర్యలు తీసుకోవాలని, భూకబ్జా దారులను అరెస్ట్ చేయాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుక్కరాయ సముద్రం మండల పరిధిలో జరుగుతున్న అక్రమ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆర్డీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, శింగణ మల నియోజక వర్గం కార్యదర్శి నారాయణ స్వామి, బుక్కరాయ సముద్రం మండల కార్యదర్శి మద్రి స్వామి, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామక్రిష్ణ పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు భూ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూములు లేని నిరుపేదలు ఉన్నారని, అసైన్ ల్యాండ్ పంపిణీలో భాగంగా అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి భూములు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ నంబర్461 ప్రభుత్వ భూమిలో భూములు లేని నిరుపేదలు దాదాపు 60 సంవత్సరాలుగా పత్తి, వేరుశనగ, ఉలవ, సజ్జ తదితర పంటలు పెట్టుకుని సాగులో ఉంటూ జీవనంసాగిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వ గుర్తింపు లేదని, కావున సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విషయంపై ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగిందన్నారు. కలెక్టర్ కూడా స్పందించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఆర్డీవో కూడా సమస్య పరిశీలించి త్వరలో పరిష్కారం చేస్తామని చెప్పారన్నారు. చెప్పి కూడా నేటికీ దాదాపు సంవత్సర కాలం గడిచింది కానీ ఇంతవరకు కూడా పట్టాలు పాసుబుక్కులు ఎవరికి ఇవ్వలేదన్నారు. సీపీఐ నాయకులు గురుస్వామి, నరసిహులు, తిప్పేస్వామి, నిరంజన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజి, హనుమంతు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నాయకులు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: కనేకల్ మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో ఆటో యూనియన్ నాయకుల ఎన్నిక సోమవారం ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగింది. సీపీఐ మండల సహాయ కార్యదర్శి ముల్లా సర్మస్, హెూలీ హాజరై యూనియన్ ని ప్రారంభించారు. అనంతరం కనేకల్ మండలం ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శాంత రాజు, భగత్ సింగ్ ఆటో యూనియన్ స్థాపన్ని ప్రారంభించారు. యూనియన్ అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు బసవరాజు,, కార్యదర్శి అంజి, నెంబర్లు రుద్రప్ప, సురేష్, గణేష్, తిప్పేస్వామి, పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిక

విశాలాంధ్ర-గుంతకల్లు : క్లాప్ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం 24 మంది క్లాప్ ఆటో డ్రైవర్లు ఏఐటీయూసీ లోకి చేరారు. ఈ సమావేశాన్ని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి సిపిఐ,ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.ఎం.డి గౌస్, ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ,మున్సిపాలిటీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిన్న కొండయ్య, జె.నరసయ్య ,చిన్న ,దాస్ మత్తయ్య చిన్న నాగరాజు పాల్గొన్నారు.

వరద బాధితుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: నగర పరిధిలోని కామ్రేడ్ పార్వతమ్మ కాలనిలో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం అందలేదని, స్థానిక సమస్యలపై ఏ అధికారి కూడా స్పందించడం లేదని సీపీఐ శాఖా కార్యదర్శి మునాఫ్ అన్నారు. ఈ నేపథ్యంలో కాలనీ కార్యదర్శి మునాఫ్ ఆపార్టీ నాయకులతో కలసి 58 వ సచివాలయం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునాఫ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం 2 వేల రూపాయలు అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఐ నాయకులు సుందర్ రాజు,రమేష్,రాంబాబు, గిరిజ,లక్ష్మి దేవి,నాగమునెమ్మ, రాము పాల్గొన్నారు.

'లంపి' నివారణకు మందులు అందజేయాలి



విశాలాంధ్ర-అనంతపురం, వైద్యం: మండల వ్యాప్తంగా విస్తరిస్తున్న లంపి వైరస్ ను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ కోరారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పశువులకు లంపి వైరస్ సూది మందు అందజేయాలని సీపీఐ నాయకులు సోమవారం పశువైద్యాధికారి తులసి రామ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల చర్మానికి మచ్చులు (లంపి వైరస్)బారినపడి మృతి చెందాయని అని పేర్కొన్నారు. లక్షల రూపాయలు విలువ చేసే పశువులు మృతి చెందుతున్నాయని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శివ, ముత్యాలన్న,నరసింహులు, స రోజమ్మ, చిన్న ముత్యాలన్న, గోపాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి తిమ్మప్ప నిర్వాకులకు సూచించారు. సోమవారం బొమ్మనహాల్ ఎంపీపీ ఎస్ స్కూల్ ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు హాజరు ఎంత మందికి మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారు. అనే వివరాలు సేకరించారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్ఎస్‌బిఎన్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

- కళాశాలలో అవినీతి అక్రమాల పై న్యాయవిచారణ జరిపించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయిస్వామి, చిరంజీవి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ బిఎన్ కళాశాలలో ఫీజు రీయింబర్స్మెంట్ లో అక్రమాలకు పాల్పడిన ఐదుగురు పాలకమండలి సభ్యులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు జెడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. పాలక మండలి సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని,కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 నుండి 2014, 2017,18 సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ సొమ్మును వారికి చెల్లించగా మిగిలిన మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పాల్సి ఉంటుందన్నారు. అయితే కళాశాల యాజమాన్యం మిగిలిన సొమ్మును ప్రభుత్వానికి తిరిగి చెల్లించకుండా ఇతర ఖాతాల్లోకి దారి మళ్లించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో 5 మంది పాలకమండలి సభ్యులపై రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం జరిగిందన్నారు. తక్షణమే వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి అర్హులైన విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేసి. కోర్సు పూర్తి అయిన అనంతరం ఆడబ్బును వెనక్కు ఇవ్వకుండా పాలకమండలి సభ్యులు స్వాహా చేయడం జరుగుతొందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రియంబర్స్మెంట్ కింద కళాశాలలో చేరే విద్యార్థులు ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసినా యాజమాన్యం విద్యార్థుల నుండి బలవంతంగా డబ్బు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి పాలక మండలిని వెంటనే తొలగించి కళాశాలను హయ్యర్ ఎడ్యుకేషన్ ద్వారానే నడిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ సొమ్మును ఇతర ఖాతాల్లోకి మళ్ళించిన ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల పాలకమండలి సభ్యులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమామహేష్, నాయకులు వంశీ ,ఆనంద్ ,చిన్న, శశి ,సిద్దు యుగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: పట్టణంలో వినాయక కూడలి నందు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్ ఎస్ బి ఎన్ కాలేజీలో జరిగిన అవినీతి కుంభకోణాన్ని విచారణ జరపాలి, విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని, ఎస్ఎఫ్ఐ ఏఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కాలర్ షిప్ ల మొత్తాన్ని ఇతర బ్యాంకు ఖాతాకు మళ్ళించారన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు పని, రాము, వంశీ, పవన్ ,శీన, తరుణ్, యువరాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, సంతోష్ పాల్గొన్నారు.

రూ. 10 వేలు ఇస్తే బిల్లు మంజూరు చేస్తాం గృహ నిర్మాణం

అధికారులు నిరసనకు దిగిన లబ్ధిదారులు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని లక్ష్మి నరసింహ కాలనీకి చెందిన చింత శేఖర్, యశోద దంపతులు వారు నివాసం ఉంటున్న శిథిలావస్థకు చేరుకున్న ఇంటిని తొలగించి ప్రభుత్వం ఇచ్చే బిల్లుతో కొత్త ఇల్లు నిర్మించుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు కూడా స్పందించి పాత ఇంటిని తొలగించి కొత్త ఇల్లు నిర్మించుకోవాలని, గత సంవత్సరం ఏప్రిల్ లో ఐడి నెంబర్ నమోదు చేసి మంజూరు చేశారు. దంపతులు తమ పాత ఇంటిని తొలగించి అప్పులు చేసి నిర్మాణం ప్రారంభించారు. ఇల్లు నిర్మాణం పూర్తి అవుతున్నప్పటికీ కూడా గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇసుక,సిమెంటు బిల్లులు మంజూరు చేయకపోవడంతో గత నాలుగు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ అధికారులు స్పందించలేదు. ఈ విషయాన్ని గట్టిగా నిలదీయడంతో కేవలం ఇసుక మాత్రమే ఇచ్చి సిమెంటు, బిల్లులు మంజూరు చేయకుండా వేధించారు. పదివేల రూపాయలు లంచమిస్తే మీ బిల్లులు మంజూరు చేస్తామని చెప్పడంతో లబ్ధిదారులు తాము డబ్బు ఇవ్వలేమని ఇప్పటికే అప్పుచేసి ఇల్లు నిర్మాణం ప్రారంభించామని, చెప్పడంతో గృహ నిర్మాణ శాఖ అధికారులు మీ ఇంటి వెనక పాత గోడ ఉందని, అందుకే బిల్లు మంజూరు చేయలేక పోతున్నామని, కారణాలు చెప్పడంతో దంపతులు సోమవారం స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. తమకు న్యాయం జరిగే వరకూ కూడా పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. తమకు బిల్లులు మంజూరు చేయకపోతే ఆత్మహత్యలు శరణ్యమని పేర్కొన్నారు. వీరి నిరసనకు అక్కడే ఉన్న గృహ నిర్మాణ శాఖ లబ్ధిదారులు, వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు కూడా స్పందించారు. అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. కార్యాలయానికి తలుపులు వేసి నిరసన తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణానికి చెందిన శిరీష మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఉరవకొండ తాలూకా అధ్యక్షులు పి. నూర్జహాన్, మండల కార్యదర్శి వన్నూరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ అదనపు కట్నం కోసం శిరీషను భర్త వారి కుటుంబ సభ్యులు వేధించి ఆమె మృతికి కారకులు అయ్యారని, ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య నాయకులూ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బిఎన్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ఎస్ ఎస్ బి ఎన్ కళాశాలలో విద్యార్థుల సొమ్ము స్వాహాచేసి, రూస నిధుల దుర్వినియోగం పై సిబి,సిఐడి తో ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని,అవినీతి అక్రమాలు చేసినటువంటి ఎస్ ఎస్ బి ఎన్ పాలకమండలి సభ్యులను తొలగించాలని సీపీఐ జిల్లాసహాయకార్యదర్శి నారాయణ స్వామి ప్రభ్యత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అనంతపురం నడిబడ్డన ఉన్నటువంటి ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల ఎన్నో సంవత్సరాల నుండి లక్షల మంది విద్యార్థులను మేధావులు గా తయారు చేసిన ఘనత కళాశాల కు ఉంది. మరి అప్పటి చరిత్ర అది. ప్రస్తుత పరిస్థితి చూస్తే పూర్తిగా అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. కేవలం ధనార్జన దేయంగా విద్యాసంస్థలు నడుపుతున్నారు. పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రోజురోజుకు విద్యాసంస్థలు లో విద్యార్థుల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో పడిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ పని చేసినా అవినీతి అక్రమాలు చేస్తూ కొంతమంది పాలకమండలి సభ్యులు పబ్బం గడుపుకొంటున్నారని విమర్శించారు. విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ప్రభుత్వం నుండి వచ్చే నిధుల లో,విద్యార్థుల ఫీజులు అన్నింటిలో అవినీతి జరుగుతుంది. బోధన, బోధనేతర ఇతర సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా,విద్యార్థులకు రింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వకుండా,గత రెండు రోజులు క్రితం 5 గురు పాలకమండలి సభ్యులైన లక్ష్మీనారాయణ రెడ్డి, నిర్మలమ్మ .వెంకటరమణారెడ్డి రమేష్ బాబు .రంగయ్య లపై విద్యార్థుల రియంబర్స్మెంట్ డబ్బులు స్వాహా చేశారని అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందంటే కాలేజీలో అవినీతి ఏ మేరకుజాతిగిందో. 403, 406, 409, 417, 418, 420 ఐపిసి 53 సెక్షన్ మీద కేసు నమోదు చేయడంపై. కేసు నమోదైన పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయలేదని పోలీసులను ఆయన ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలతో గాంధీ విగ్రహం నుండి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని అన్ని ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్ దగ్గర బైయిటఈస్తామనిపోలీస్ తీరుపై నిరాసక్తనా వ్యక్తం చేశారు. రేపటి లోపల అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు పంపాలి. తక్షణం పాలకమండలిని రద్దు చేయాలి. స్వాహా అయినా సొమ్ము ను ప్రభుత్వం కు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

స్పందనకు అధికారులు కరవు

ఏడు శాఖల అధికారుల మాత్రమే హాజరు

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపన చేపడుతున్న స్పందన కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు దాన్ని నిర్వీరం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మండల తాహసిల్దార్, ఇంచార్జ్ ఎంపీడీవో, ఏపీఎం, విద్యాశాఖ ఏపీవో, ఐసిడిఎస్, ఇంజనీర్, వీళ్ళు తప్ప మిగతా అధికారులందరూ హాజరుకాని అధికారులు అటవీశాఖ, వైద్యశాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, హార్టికల్చర్, నీటిపారుదల శాఖ, ఆర్డబ్ల్యూజేఈ, రవాణా శాఖ, గృహ నిర్మాణ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, హార్టికల్చర్, దాదాపుగా 12 శాఖల హాజర్ కాకపోవడం దేనికి నిదర్శనమని అక్కడ వచ్చిన ప్రజలు ఒకొక చర్చించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేస్తూ ప్రతి సోమవారం స్పందనకి కి దుమ్మా కొడుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తారని ఆశతో ప్రజల ఆఫీస్ వద్దకు వస్తే తీరా చూస్తే సంబంధిత అధికారులు లేకపోవడంతో నిరుస్తాహంతో వెనుక తిరిగి వెళున్నారు గత కొన్ని నెలల నుంచి ఇలానే జరుగుతుంది. మండల సర్వసభ సమావేశంలో తాహసిల్దార్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా లెక్కచేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం కి అధికారులను హాజరయ్యే విధంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పొలాలకు రాస్తా సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: కళ్యాణదుర్గం మండల పరిధిలోని బాలవెంకటాపురం గ్రామ రైతులు తమ పొలాల్లోకి వెళ్ళడానికి రాస్తా సౌకర్యం కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున తెలిపారు, ఈ మేరకు బాధిత రైతులు, సీపీఐ, రైతుసంఘం నాయకులతో కలసి సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ వ్యవసాయ పనులు చేసుకునేందుకు తమ పొలాల్లోకి సరైన రాస్తా సౌకర్యం లేకపోవడంతో సుమారు 200 మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామక్రిష్ణ, కళ్యాణ దుర్గం మండల కార్యదర్శి ఆంజనేయులు, రైతులు సురేంద్ర, ఆనంద్, రాము, శ్రీరాములు, ఇమాంవలి, మహబూబ్ బాష,ధనుంజయ, తిమ్మయ్య,శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మూడున్నరేళ్లలో సంక్షేమ పథకాలతో లబ్ధి

విశాలాంధ్ర-విడపకల్లు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం విడపనకల్లు మండలం డోనేకల్లు గ్రామంలో నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి గడప గడపకు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ నవరత్నాలు అర్హులైన వారికి అంతుతున్నాయో లేదో ప్రజల నుంచి ఆరా తీశారు. పథకాలు అందని వారు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ హనుమంతు, కన్వీనర్ బసన్న, వైస్ ఎంపిపి కరణం పుష్పవతి, భీంరెడ్డి , రమేష్, దేవరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి చందుకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు, వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి చందు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాప్తాడు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ హేమావతి, వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, కన్వీనర్ జూటూరు శేఖర్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో స్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సర్పంచ్ చంద్రశేఖర యాదవ్ అంబేద్కర్ కాలనీ ఫాదర్ ఫెర్రర్ కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని కోరారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

విశాలాంధ్ర-శింగనమల: నవంబర్ 15న నుండి మండల వ్యాప్తంగా ఉన్న 19 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ అధికారులు తనిఖీలు చేపడుతున్నారని ప్రజలందరూ సామాజిక తనిఖీ అధికారులకు తగిన సమాచారాన్ని అందించి నిక్కచ్చిగా సామాజిక తనిఖీ జరిగే విధంగా సహకరించాలని ఎంపీపీ యోగేశ్వరి, ఎంపీడీవో నిర్మల కుమారి ప్రజలను కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సమన్వయ సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో నిర్మల కుమారి హాజరయ్యారు. ఏ పిఓలు శ్రీనివాసులు, ఎర్రమ్మ, ఎస్ ఆర్ పి విజయ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ విజయ్ కుమార్ , పంచాయతీరాజ్ ఇంజనీర్ వరప్రసాద్, ఏపిఎం నారాయణస్వామి, పంచాయతీ సర్పంచులు, డి ఆర్ పి లు శ్రీనివాసులు ,విద్యాసాగర్, గణేశ్వర్ రెడ్డి, మణికంఠ ,రామ తులసి, సరస్వతి, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ధర్నా

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో ఎస్సీ, మాలా కాలనీ నీటి సరఫరా కాలనీ వాసులు తల్లడిల్లుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని సోమవారం కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో సచివాలయం ఎందుట ధర్నా చేశారు. వారం రోజులుగా నీటి సరఫరా లేదు. గొంతు తడుపుకోవడానికి నీరు లేదని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మహిళలు ఎఐటియుసి నియోజకవర్గ నాయకులు ఎంబీ చన్నరాయుడు మాట్లాడారు. మంచినీరు సరఫరా చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులు కాలయాపన చేస్తున్నారు అని తెలిపారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద రైతుల భూ సమస్యలు పరిష్కరించాలంటూ తలుపుల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో భారీగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు వారి భూ సమస్యల పైన సంవత్సరం తరబడి తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వైఖరితో రైతుల సమస్యలను పట్టించుకోని పాపాన పోలేదు. ఇదేవిధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరి చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఈ అధికారులపై కలెక్టర్

ఫిర్యాదు చేస్తామని తలుపులు సిపిఐ నాయకులు హెచ్చరించారు. కొరుగుటపల్లి గ్రామానికి చెందిన నిర్మల అనే మహిళ 45 సంవత్సరాల నుండి భూమి సాగులో ఉన్నానని, పలుసార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చిన ఉపయోగం లేదని, తనను రెవిన్యూ అధికారులు అమర్యాదగా హేళనగా మాట్లాడుతూ కార్యాలయం నుండి బయటకు వెళ్ళిపో అంటూ హుకుం జారీ చేస్తున్నారని, పత్రిక మూలంగా తిరుమల తెలియజేసింది. జిల్లా కౌన్సిలర్ సభ్యులు హసన్, ఎల్వి రమణ, సహాయ మండల కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్బాషా, హుస్సేన్ భాష, అశోక్, తదితర కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దని గిరిజన ప్రజా సంఘాల నేతలు కోరారు. సోమవారం హనుమాన్ కోడలు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జాతీయ గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు మల్లికార్జున నాయక

మాట్లాడుతూ 52 జీవోను రద్దు చేయాలి. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యతం చేస్తామన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎస్టీలకు రిజర్వేషన్లు పెరగలేదని, ఇతర కులాలను ఎస్టి జాబితాలో చేర్చితే గిరిజనులు తీవ్రంగా నష్టపోతామన్నారు. బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వీల్లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ను రద్దు చేయాలని కోరారు.గత ప్రభుత్వ హయంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ వచ్చిందని అప్పట్లో గిరిజన సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. రాజకీయంగా, సామాజికంగా బలవంతులైన బోయ, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే అమాయక గిరిజన బ్రతుకులు దుర్భరంగా తయారవుతారన్నారు. ఏదైనా ఒక కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలంటే వారి వేష, భాషా, సంస్కృతి, సంప్రదాయాలు ఆహారపు అలవాట్లు వారి జీవన విధానం భౌగోళిక పరిస్థితులు పరిగణలోకి తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ విషయాలన్నిటినీ పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ పై సీఎం వైఎస్ జగన్ పునరాలోచన చేయాలని కోరారు. గిరిజన పక్షపాతి అయిన వైయస్ జగన్ తమ న్యాయమైన అభ్యర్థనను పరిశీలించాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు రమేష్ నాయక్ కాలే నాయక్, శివ శంకర్ నాయక్ కృష్ణ నాయక్, పాలే జయరాం నాయక్, గోపాల్ నాయక్ రంగా నాయక్ తదితరులు పాల్గొని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణమునందు వడ్డెరలు ఏకతాటిపై వచ్చి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర్ల నాయకులు మాట్లాడుతూ బుధవారం నుంచి 3 రోజులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు కదిరి నియోజవర్గం వడ్డెర నాయకులు తలుపుల మండలం వడ్డెర్ల నాయకులు తెలిపారు. ప్రతి వడ్డర్లు రిలే నిరాహార దీక్షలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపినప్పుడే ఆరోగ్యవంతులు అవుతారని గైనకాలజిస్ట్ వైద్యులు ఎస్. రాధ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్ వద్ద గల శ్రీ అమృత సాయి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. తదుపరి డాక్టర్ రాధ వివిధ రకాల వ్యాధులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను ఇవ్వడం జరిగింది. తదుపరి స్కానింగ్ కూడా ఉచితంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ ఈ శిబిరానికి నూరు మంది రోగులు పాల్గొనడం జరిగిందని, ఉచిత వైద్య చికిత్సలతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలపడం జరిగిందన్నారు. స్త్రీలకు సంబంధించిన అన్ని రకముల సమస్యలకు డాక్టర్ రాధ ద్వారా పరిష్కార మార్గాలను తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని మరువపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిన్నఅంజి(50) సోమవారం అనారోగ్యం తో

చనిపోగ గ్రామానికి చేరుకొని పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి కూడా గ్రామానికి వెళ్లి మృతునికి నివాళులర్పించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, నాగప్ప, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, మరువపల్లి నరసింహులు రాము శంకర, మారుతి ఉన్నారు.

కంటి నరం జబ్బుతో చూపు కోల్పోతారు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: కంటి నరం జబ్బుతో చూపు కోల్పోవడం

జరుగుతుందని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో ప్రపంచ చక్కెర వ్యాధి దినోత్సవం ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు లాప్టాప్ ద్వారా చక్కెర వ్యాధిపై వచ్చు కంటి జబ్బులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై స్లైడ్స్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చక్కెర వ్యాధిగ్రస్తులకు రక్షణకు అవకాశం కల్పించుట, భావితరాలకు కూడా చక్కెర వాదిపై పూర్తిగా అవగాహన కల్పించుట, కంటి రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించ డం జరిగిందన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర - అగళి : స్థానిక ప్రాథమిక పాఠశాలతోపాటు ఆదర్శ పాఠశాల ను సోమవారం ఎంపీపీ రేణుక కామరాజు మండల విద్యాధికారి గోపాల్

ఆకస్మికంగా తనిఖీ చేశారు . విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఏజెన్సీ లకు సూచించారు.అదేవిధంగా ఎంపీపీ రేణుక కామరాజు మండల విద్యాధికారి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని అరగించారు. విద్యార్థులకు సక్రమంగా భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రేణుక ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు అదేవిదంగా ఎం ఇ ఓ గోపాల్ గాయత్రి కాలనీ ఎచ్ డి హల్లి తాండ కస్తూరిబా గాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు లేసి ఘనంగా నివాళులర్పించారు విద్యార్థుల హాజరు ఉపాధ్యాయులు పట్టికను పరిశీలించారు కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. ఎంపీపీ వెంట మండల ఉపాధ్యక్షులు విమల సదానంద, ఆరాధ్య, స్థానిక నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధిలో ఉన్న జ్యోతివాండ్లపల్లి తాండా సందు శ్రీ మారమ్మ తల్లి దేవాలయం నిర్మాణంకు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి రూ. 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని

మాజీ సర్పంచ్ అగ్రహారం పల్లి రాజారెడ్డి, లోకనాథ్ రెడ్డి ఆలయ కమిటీ మెంబర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్ర నాయక్, గోపాల్ నాయక్, జీవుల నాయక్, కృష్ణా నాయక్, రమేష్ నాయక్, నారాయణ నాయక్, సత్య నాయక్, హనుమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-చిలమత్తూరు: కొడికొండ చెక్ పోస్ట్ లో సోమవారం సెబ్ అధికారులు వాహనాల తనిఖీ చేస్తుండగా గండ్లపెంట మండలము కుమ్మరవాండ్ల పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న గా పోలీసులకు అనుమానం వచ్చింది అయితే వాహనాన్ని తనిఖీ చేయక వాహనంలో మద్యం ఉండడంతో మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సెబ్ పోలీసులు అతని వద్ద నుండి 93 (90ఎంఎల్) హైవార్డ్స్ చీర్స్ విస్కీ టేట్రా ప్యాకెట్లలను పట్టుకున్నారు. తదుపరి చర్య నిమిత్తమై ముద్దాయిని మరియు సీజ్ చేయబడిన కర్ణాటక మద్యమును హిందూపురం సెబ్ స్టేషన్ వారికి అప్పచెప్పినట్టు కొడికొండ సెబ్ ఎస్సై ఓం సింహ వారు తెలిపినారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్లు రవి కుమార్ మరియు రాజశేఖర్, కానిస్టేబుల్ ఆశ పాలుకొన్నరు అని ఎస్సై ఓం సింహ తెలిపారు.

ఘనంగా సహకార సంఘాల వారోత్సవాలు

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్,: స్థానిక సహకార సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో 2022 సహకార సంఘ 69వ వారోత్సవాలు సహకార సంఘ సిబ్బందితో కలిపి ఘనంగా నిర్వహించారు.

అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సోమవారం 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులు వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అధ్యక్షులు జై చంద్రారెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్సీపి హయాంలోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందా యని తెలిపారు. అలాగే ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం లో ఆరు కోట్ల నుండి 18 కోట్లు ఆదాయం పెంచిన ఘనత ఒకవైపు వైకాపా ప్రభుత్వంలోని జరిగిందని పేర్కొన్నారు. బి ఎల్ సి ఓ మరియా దాస్, బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మి, ఎడిటర్ మురళి, సీనియర్ ఇన్స్పెక్టర్ సాహిద్ భాష, సీఈవో మల్లికార్జున రెడ్డి, బ్యాంక్ సిబ్బంది శ్రీనివాసులు, వి రమణ, నాయకులు వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ సమీవుల్లా పాల్గొన్నారు.

వాల్మీకిని ఆదర్శంగా తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: నేటి సమాజంలో ప్రజలు వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు.

మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలో నూతనంగా వాల్మీకి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ ఇందిరమ్మ, అడ్వైజర్ జిల్లా చైర్మన్ రమణారెడ్డి, పుట్టపర్తి హుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా వాల్మీకి సంఘం కన్వీనర్ గంగాధర్, వాల్మీకి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాల్మీకి శంకర్, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, మటన్ శంకర్, ప్రొఫెసర్ రాజేష్ మరియు వాల్మీకులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన వైవి మురళి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్ర రాజధాని లోని ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నివాసంలో పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వైవి మురళి సోమవారం ఆయనను కలిశారు.

2023 జనవరి 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నందున రాష్ట్రంలోనే తెలుగు యువత నాయకులతో సమావేశాన్ని నిర్వహి ంచారు. క్రమశిక్షణతో పార్టీ కోసం ఐక్యతగా పనిచేయాలని సూచించారు.

అక్రమ కట్టడాలను నియంత్రించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములో రెవెన్యూ అండ్ మున్సిపల్ రిజర్వ్ స్థలాలలో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా భూ కబ్జాలు చేస్తున్నారని ఆ అక్రమ కట్టడాలను వెనివెంటనే ఆపాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పని కుమార్, బోయ రవిచంద్ర, పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్ లు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల పాలవుతున్నాయని, స్థలాలను రక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లు ఉండడం సరైన పద్ధతి కాదని తెలిపారు. టిడిపి నాయకులు చింతపులుసు పెద్దన్న, భీమానేని ప్రసాద్ నాయుడు ,మారుతి స్వామి, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, రామకృష్ణ, తోట వాసుదేవా తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడమే ముఖ్య లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలోని పేదలందరికీ ఉచితంగా అన్నదానం చేయడమే తెలుగుదేశం పార్టీ యొక్క ముఖ్య లక్ష్యమని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి

కుమార్, బోయ రవిచంద్ర, పురుషోత్తం గౌడ్, పరిస్సే సుధాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు కొత్తపేట సర్కిల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగళూరుకు చెందిన పరిటాల అభిమాని మండి యజమాని గోవిందరాజులు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగూరుషెన్, మారుతి స్వామి, చీమల రామాంజి, గోసల శ్రీరాములు, కేశగాల శీన, బీల్లేసిన తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయని జనసేన పార్టీ మండల కన్వీనర్ పూల శివప్రసాద్ తెలిపారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రామాంజనేయులు రెడ్డికి మేజర్ పంచాయతీ కార్యదర్శి గోపాల్ సచివాలయ కార్యదర్శులకు ఇళ్ల నిర్మాణాలపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వము మండల వ్యాప్తంగా 1600 ఇల్లు మంజూరు చేసిందని అయితే ప్రభుత్వం ఇచ్చే 1,80,000 రుణము ఏమాత్రం సరిపోనందున అవి నిర్మాణాలకు నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సల్లప్ప, నరేంద్ర, గంగాద్రి, చింతలప్ప, తేజ తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం నియోజకవర్గమునకు చెందిన క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలకు , పెనుకొండ అసెంబ్లీ ఇంచార్జీ బి కె. పార్థసారధి అవగాహనా సదస్సు నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిల విధివిధానాలు, వారి భాధ్యతలను వివరించారు. ఓటరు నమోదు కార్యక్రమములో చురుకుగా పాల్గొనాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ,కొత్త ఓటర్లను చేర్పించాలని సూచించారు. అలాగే ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. మండల కన్వీనర్ లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించండి

విశాలాంధ్ర-ఓబుల్ దేవర చెరువు: మండల పరిధిలోని సున్నంపల్లి గ్రామ సమీపంలో ఉన్న వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోవడంతో పెద్దగుట్లపల్లి మలక వారి పల్లి సున్నంపల్లి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి దాదాపు నెల కావస్తున్న పాలకులు గాని, అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదంటూ సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయచంద్ర మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలు ఆరోగ్య సమస్యలు ఇతర సమస్యలకు పట్టణ ప్రాంతానికి వెళ్లాలంటే వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పిట్ట ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం శుద్ధ దండగని ఆయన విమర్శించారు. అందుకు స్పందించిన మండల పరిషత్ అధికారి పోలప్ప మాట్లాడుతూ వీలైనంత త్వరలోనే తాత్కాలికంగా వంతెన నిర్మాణం చేపడతామని తెలియజేయడంతో వారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారెడ్డి, శ్రీనివాసులు, నాగేంద్ర, కిష్టప్ప, షాను ఆరిఫ్, నాగరాజు తో పాటు మహిళా నాయకురాలు మల్లేశ్వరి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలానికి చెందిన కురువ సోదరులు సోమవారం రహదారులు భవనాల వసతి గృహమునందు కె.వి.ప్రసాద్ ,మల్లికార్జున ,నాగేంద్ర, సీనా, ఆదినారాయణ తదితరుల కురువ సోదరులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కురువ సోదరులు సామకోటి ఆదినారాయణ, కమ్మన్న సంయుక్తంగా మాట్లాడుతూ కురువ సోదరులను జిల్లా స్థాయిలో జరిగే

కురుమల ఐక్యత సమావేశం భారీ ర్యాలీ మరియు బహిరంగ సభఈనెల 27వ తేదీన 9 గంటలకు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని, ఈ భారీ బహిరంగ సభకు జిల్లాలోని ప్రతి కురువ సోదరులు హాజరు కావాలని, మొదటగా పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వద్ద నుండి సాయి ఆరామం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి ,సాయి ఆరామం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని, ఈ భారీ బహిరంగ సభకు విద్యావంతులైన మేధావులు, వక్తలు సమావేశంలో ప్రసంగించాలని , ఈ సమావేశంలో వ్యక్తిగత విషయాలకు గాని పార్టీలకు సంబంధించిన విషయాలను కానీ ఏ విదమైన వివాదాలకు తావివ్వకుండా ప్రసంగించి బహిరంగ సభను విజయవంతం చేసి, సమావేశ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొండల రాయుడు, సురేష్, శేఖర్, చిట్రా ఆదినారాయణ , చంద్ర ,రామాంజనేయులు ,సోమశేఖర్ తదితర మండల కురువ సోదరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో అధికారులు చొరవ చూపాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఇండ్ల నిర్మాణం పనుల్లో అధికారులు చొరవ చూపాలని,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు హౌసింగ్ కార్యాలయముకు వెళ్లి డి ఈ, ఏఈ లతో ఇళ్ల మంజూరు విషయాలపై వారు చర్చించారు. అనంతరం నియోజకవర్గంలో ఎంతమందికి ఇంటి పట్టాలు ఇచ్చారు? ఎంతమంది ఇంటి నిర్మాణాలు చేపట్టారు? ఎంతమందికి బిల్లులు మంజూరు అయ్యాయి? ఇంకను ఎంతమందికి బిల్లులు రావాలి? అన్న విషయాలపై తీవ్రంగా చర్చలు జరిపారు. తన పర్యటనలో ఇంటి నిర్మాణ విషయంలో ఎన్నో అవకతవ కలు జరిగాయని, లబ్ధిదారులు కూడా ఇంటి నిర్మాణ విషయంలో అప్పుల పాలయ్యామని తెలపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలు కట్టుకున్న నిర్మాణాలకు వేగవంతంగా బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

గోరంట్ల లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం పె నుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మేజర్ పంచాయితీ,1వ వార్డు పరిధి లోని చౌడేశ్వరి కాలనీ లో పర్యటించారు,గడప గడపకు మన ప్రభుత్వం" లో ఎమ్మెల్యే శంకర నారాయణ కి అపూర్వ ఘన స్వాగతం పలికారు. నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నారులందరికీ జాతీయ బాలుర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర నారాయణ తెలిపారు. భారత దేశ తొలి ప్రధాని శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పించారు, ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు, లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదు అని వివరిస్తూ, అక్కడే అధికారుల సమక్షంలో పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు, ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ధన రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, ఎంపీపీ ప్రమీల

మూర్తి, జడ్పీటిసి పాలే జయరామ్ నాయక్, స్థానిక సర్పంచ్ సరోజ నాగే నాయక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీలు , సర్పంచులు, వైఎస్ఆర్ సీపీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, డీలర్లు, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణములోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పాఠకులు నడుమ, గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి నిర్వహించారు. తదుపరి గ్రంథాలయ చైర్పర్సన్ ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి రమా, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, శివమ్మ ,గంగాధర్ ఉపాధ్యాయులు చంద్రకళ, ముకుంద ,గీత, శివమ్మ, గంగాధర్ నాయక్ అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి మెహబూబ్ భాష ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సందర్భంగా గ్రంథాలయ ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం ల పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం ఎం. లక్ష్మీబాయి, ఉర్దూ స్కూల్ హెచ్ఎం తాబూస బేగం, పాల్గొన్నారు.

రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొని మొదటగా బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలను సమర్పించి గ్రంథాలయాలు ద్వారా విద్యార్థులకు గ్రామ ప్రజలకు విజ్ఞాన సమాచారం తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. టీచ్ హైస్కూల్ కస్పాండెంట్ తిమ్మారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ శాఖా గ్రంథాలయము నందు సోమవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించడం మరియు పిల్లల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తొలి ప్రధానిగా ఆయన చేసిన సేవలు వివరించడం జరిగింది. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగిన ది. జన గణ మన జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె. మహబూబ్ బాషా, రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు షమివుల్లా, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో కోట వీధిలో ఉన్న గ్రంథాలయంలో 55వ వారోత్సవాలు బి. కమలమ్మ ఆధ్వర్యంలో తలుపుల శాఖ గ్రంథాలయంలో ప్రారంభమైనవి. అందులో భాగంగా ఈరోజు మన దేశ మొదట ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ని ఘనంగా జరుపుకున్నాము. ఇందులో పాఠకులు,

శ్రీవాణి స్కూల్ తలుపుల విద్యార్థులు చంద్ర శేఖర, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగానపల్లి: స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి గోవిందు ఆధ్వర్యంలో రాష్ట్ర దృశ్యకళ అకాడమీ డైరెక్టర్ ప్రభాకర్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగముగా ఈరోజు చాచా నెహ్రూ జయంతి పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.